Machilipatnam
vani sweets
వాణి స్వీట్స్
మచిలీపట్నం
నాణ్యత... నమ్మకంలో... నెంబర్ 1
నోరూరించే స్వీట్స్... వినాయక చవితి... దసరా... దీపావళి... సంక్రాంతి...
క్రిస్మస్... ఇలా అన్ని పండుగలకు స్పెషల్ స్వీట్స్... ఫ్రెష్‌గా లభించును

బందరు లడ్డు... హల్వా...
ఎన్నెన్నో రకాల స్వీట్స్‌కు ఫేమస్
ఫోర్ట్‌రోడ్ | బలరామునిపేట, మచిలీపట్నం.

# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 249

పేజీలు : 6 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

ఆదివారం 11 ఫిబ్రవరి 2024

సర్వే జనా సుఖినో భవంతు



శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ అమ్మవారు

## విశ్వజననీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి

## ఆత్మార్పణ దినోత్సవం

లోక కళ్యాణార్థం అహింస, త్యాగ నిరతిని
ప్రపంచానికి చాటి చెప్పిన జగజ్జనని లోక పావని
**శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి**
**ఆత్మార్పణ దినోత్సవం** సందర్భంగా
అమ్మవారిని స్మరించుకుంటూ...

**టి. జి. వెంకటేష్**
మాజీ మంత్రివర్యులు
గౌరవ చైర్మన్ : ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ

**C.A. పెనుగొండ సుబ్బరాయుడు**
మాజీ అధ్యక్షులు
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ

**చిన్ని రామ సత్యనారాయణ**
రాష్ట్ర అధ్యక్షులు
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ

**శేగు షణ్ముఖరావు**
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ

**జయంతి వెంకటేశ్వర్లు**
గౌరవధ్యక్షులు
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ

**పల్లపోతు వెంకటేశ్వర్లు**
ఆర్గనైజింగ్ సెక్రటరీ
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ

**వెలగా శ్రీరామమూర్తి**
జిల్లా అధ్యక్షులు
పశ్చిమ గోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం

**శిరిగుబ్బ వెంకటేశ్వర్లు**
జిల్లా అధ్యక్షులు..
అనంతపురం జిల్లా ఆర్యవైశ్య సంఘం

**కొండా ప్రవీణ్ శంకర్**
జిల్లా అధ్యక్షులు : శ్రీ పొట్టి శ్రీరాములు
నెల్లూరు జిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘం

**అమర్తలూరు చంచయ్య**
జిల్లా అధ్యక్షులు : శ్రీ పొట్టి శ్రీరాములు
నెల్లూరు రూరల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం

**మిరియాల భద్రీ నాథ్**
జిల్లా అధ్యక్షులు
కర్నూలు జిల్లా ఆర్యవైశ్య సంఘం
ఆదోని

**బొగ్గవరపు వెంకట రాజారావు**
జిల్లా అధ్యక్షులు
ఎన్‌టిఆర్ జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం
వత్సవాయి (మం)

**కోట గురు బ్రహ్మం**
చీఫ్ ఆర్గనైజర్..
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ

**దూపకుంట్ల శబరి వర ప్రసాద్**
రాష్ట్ర అధ్యక్షులు..
ఆర్యవైశ్య యువజన సంఘం
అనంతపురం

**అత్తులూరి కృష్ణ కిరణ్**
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి..
ఆర్యవైశ్య యువజన సంఘం
కర్నూలు


విశ్వజననీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి
ఆత్మార్పణ దినోత్సవం
లోక కళ్యాణార్థం అహింస, త్యాగ నిరతిని
ప్రపంచానికి చాటి చెప్పిన జగజ్జనని లోక పావని
శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి
ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా
అమ్మవారిని స్మరించుకుంటూ...
శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం - మచిలీపట్నం
మామిడి మురళీ కృష్ణ — అధ్యక్షులు
మోట మర్రి బాబా ప్రసాద్ — ప్రధాన కార్యదర్శి
ఉడత్తు శ్రీనివాసరావు — కోశాధికారి
సామా లక్ష్మీ కాంతారావు — ఉపాధ్యక్షులు
బైసాని హయగ్రీవ రావు — జాయింట్ సెక్రటరీ


# జనసేన దిమ్మె పునర్నిర్మాణం



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక 11వ డివిజన్ లో పునర్ నిర్మించిన జనసేన పార్టీ జెండా దిమ్మవద్ద రాజ్యాంగ హక్కులు కాపాడాలని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులర్పించిన జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ,జనసేన పార్టీ శ్రేణులు.

## విద్యార్థులు వర్క్ షాప్ ల ద్వారా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి - కరస్పాండెంట్ కంచర్ల రామయ్య

**కందుకూరు,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన వారం రోజుల వర్క్ షాప్ ఈ శనివారం తో విజయవంతంగా పూర్తయినట్లు కళాశాల యాజమాన్యం పేర్కొంది. వర్క్ షాప్ ముగింపు సభను కళాశాల స్మార్ట్ క్లాస్ రూమ్ లో నిర్వహించారు. వర్క్ షాప్ నందు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్వహించే ఉద్యోగ నియామకాలలో ప్రాధాన్యతకు అవకాశాలు ఉంటాయి. రాష్ట్ర స్కిల్ కార్పొరేషన్ కోర్స్ లను, వర్క్ షాప్ లను ప్రకాశం కళాశాల యాజమాన్యం నిర్వహించే తీరు అభినందనీయమని మహీధర్ పేర్కొన్నారు. మంచి క్రమశిక్షణ, నిబద్ధతను ప్రదర్శించిన ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ థర్డ్ ఇయర్ విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ రిసోర్స్ పర్సన్ బి.మహిధర్ ప్రశంసించారు.

# పీవీ కి భారతరత్న అవార్డు ప్రకటించడం పట్ల హర్షం



**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** బ్రాహ్మణ జాతి ముద్దుబిడ్డ, ఆర్థిక సంస్కరణల రూపశిల్పి స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నరసింహా రావుకు భారతరత్న అవార్డు ప్రకటించినందుకు బ్రాహ్మణులందరూ ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని బ్రాహ్మణ సేవా సంఘం మచిలీపట్నం అధ్యక్షుడు, వేమూరి రామకృష్ణారావు అన్నారు. శనివారం బ్రాహ్మణ సేవా సంఘం కార్యవర్గ సమావేశం మచిలీపట్నం పరాసుపేట త్రిపుర సుందరి ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించి, స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించి, స్వర్గీయ మాజీ ప్రధాని పి వి నరసింహారావు చేసిన సేవలను స్మరించుకుని, స్వర్గీయ మాజీ ప్రధాని, బ్రాహ్మణ జాతి ముద్దుబిడ్డకు భారతరత్న అవార్డు ప్రకటించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర మంత్రివర్గానికి మీడియా ముఖంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు, ఏ ఆర్ కె మూర్తి, వింజమూరి శివరాం,మోపర్తి సుబ్రమణ్యం, ఆర్ వి ఎస్ మురళీధర్, సింగరాజు గోవర్ధన్, పి. వి. ఫణి కుమార్, జమ్మలమడక సేతురామయ్య, పి ఎస్ ఎస్ ఆర్ శర్మ, కాను కొలనుఫణి కిరణ్ శర్మ, భవిష్య, సింగరాజు దివాకర్, వియు ప్రభూజి, శేఖర్, వేమూరి శ్రీనివాస్, కావూరి రాధాకృష్ణమూర్తి, వెంపటి గోపాలకృష్ణ, దిట్టకవి వెంకటేశ్వరరావు, మునుకోట్ల శ్రీకాంత్, కాపవరపు చంద్రశేఖర్, వారణాసి వెంకట శైలజ, బీహెచ్ మధురవాణి, తదితరులు పాల్గొన్నారు.



విశ్వజననీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి
ఆత్మార్పణ దినోత్సవం
లోక కళ్యాణార్థం అహింస, త్యాగ నిరతిని
ప్రపంచానికి చాటి చెప్పిన జగజ్జనని లోక పావని
శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి
ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా
అమ్మవారిని స్మరించుకుంటూ...

ఉడత్తు శ్రీనివాస నాంచారయ్య
(శ్రీనివాసరావు)
ప్రెసిడెంట్ : వాసవి క్లబ్ కపుల్స్
ప్రెసిడెంట్ : ఎన్.టి.ఆర్, కృష్ణాజిల్లా యాక్స్ & ట్యాక్స్ కన్సల్‌టెంట్ అసోసియేషన్
ప్రెసిడెంట్ : మచిలీపట్నం అకౌంట్స్ అసోసియేషన్
జాయింట్ ట్రెజరర్ : కృష్ణాజిల్లా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్,
మచిలీపట్నం.




విశ్వజననీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి
ఆత్మార్పణ దినోత్సవం
లోక కళ్యాణార్థం అహింస, త్యాగ నిరతిని
ప్రపంచానికి చాటి చెప్పిన జగజ్జనని లోక పావని
శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి
ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా
అమ్మవారిని స్మరించుకుంటూ...
కె. హరి వెంకట సతీష్
సమాజ సేవకులు, వెల్త్ కేర్ అడ్వైజర్,
ఫైనాన్షియల్ సర్వీసెస్, ఫైనాన్షియల్ ప్లానర్
గుంటూరు




విశ్వజననీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి
ఆత్మార్పణ దినోత్సవం
లోక కళ్యాణార్థం అహింస, త్యాగ నిరతిని
ప్రపంచానికి చాటి చెప్పిన జగజ్జనని లోక పావని
శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి
ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా
అమ్మవారిని స్మరించుకుంటూ...

వెలగా శ్రీరామమూర్తి
అధ్యక్షులు : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం
ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్, గోపాలపురం పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు,
యం.పి.టి.సి : కరిచర్లగూడెం, కోమటికుంట. వైయస్సార్‌సీపీ మండల పరిషత్ ఫ్లోర్ లీడర్,
రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ కార్యదర్శి,
మాజీ సర్పంచ్ : కోమటికుంట, మాజీ సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షులు,
గోపాలపురం మండలం, కోమటికుంట





విశ్వజననీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి
ఆత్మార్పణ దినోత్సవం
లోక కళ్యాణార్థం అహింస,
త్యాగ నిరతిని ప్రపంచానికి
చాటి చెప్పిన జగజ్జనని, లోక పావని
శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి
ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా
అమ్మవారిని స్మరించుకుంటూ...
శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం - మార్కాపురం

శ్రీ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ శ్రేష్ఠి — అధ్యక్షులు

శ్రీ సూరె వెంకట సుబ్బారావు శ్రేష్ఠి — కార్యదర్శి

శ్రీ రామడుగు వెంకట రమేష్ శ్రేష్ఠి — కోశాధికారి
పట్టణ ఆర్యవైశ్య సంఘం — మార్కాపురం
యువజన సంఘం — మార్కాపురం
మహిళా సంఘం — మార్కాపురం

# బడ్జెట్ పత్రాలు ముఖ్యమంత్రి కి అందజేసిన డిప్యూటీ సి ఎం



**హైదరాబాద్,కలంకౌంటర్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి బడ్జెట్ పత్రాలు అందజేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల.శ్రీధర్ బాబు.

# తెలంగాణ ప్రజల ఆకాంక్షలు తీర్చడమే మా లక్ష్యం: భట్టి

**● అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి ● ప్రజల కోసం ఎన్ని కష్టాలనైనా ఓర్చుకోవడానికి తమ ప్రభుత్వం సిద్ధమని వెల్లడి ● ధనిక రాష్ట్రంలోనూ ప్రజల కష్టాలకు గత ప్రభుత్వమే కారణమని విసుర్లు**

**తెలంగాణ,కలంకౌంటర్ :** తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రజల కోసం ఎన్ని కష్టాలనైనా ఓర్చుకోవడానికి సిద్ధమని ఆర్థిక మంత్రి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. శనివారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టి ఆయన మాట్లాడారు. అమరవీరులు దేనికోసమైతే త్యాగాలు చేశారో వాటిని సాధిస్తామని పేర్కొన్నారు. ఇనుప కంచెలు బద్దలుకొట్టి ప్రారంభమైన ప్రజాపాలన నిరాటంకంగా కొనసాగుతుందని భట్టి చెప్పారు. ధనిక రాష్ట్రంలోనూ ప్రజలు కష్టాలతో సతమతం కావడానికి గత ప్రభుత్వ విధానాలే కారణమన్నారు. కొందరి కోసం అందరు అన్నట్లుగా గతంలో పాలన కొనసాగిందని బీఆర్ఎస్ పై విమర్శలు గుప్పించారు. మార్పు కోరుతూ స్వేచ్ఛను సాధించుకున్నారంటూ రాష్ట్ర ప్రజలకు భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలియజేశారు. తమ ప్రభుత్వం మాత్రం అందరి కోసం మనమందరం అనే నూతన స్ఫూర్తితో పనిచేస్తోందన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు ప్రాధాన్యత కల్పించడంతో పాటు సంక్షేమం-అభివృద్ధే ధ్యేయంగా బడ్జెట్ ను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

**అంచనా బడ్జెట్..** అంచనా వ్యయం రూ.2,75,891 కోట్లు రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు మూలధన వ్యయం రూ. 29,669 కోట్లు

# రాష్ట్ర విస్తృత ప్రయోజనాల కోసమే పొత్తులు

**● జన సేన అధినేత పవన్ కళ్యాణ్**

**విజయవాడ,కలంకౌంటర్ :** పొత్తులపై పార్టీ విధానాలకు భిన్నంగా వ్యాఖ్యానాలు వద్దు జన హితానికీ, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికే జనసేన పార్టీ ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని జన సేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. విస్తృతమైన రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఆంధ్ర ప్రదేశ్ సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం పొత్తుల దిశగా ముందుకు వెళ్తున్నాం. ప్రస్తుతం పొత్తులకు సంబంధించి చర్చలు కొనసాగుతున్న ఈ దశలో- పార్టీ నాయకులు భావోద్వేగాలతో ఎలాంటి వ్యాఖ్యానాలు చేయవద్దు. పార్టీ విధానాలకు భిన్నమైన అభిప్రాయాలూ ప్రచారం చేయవద్దు. ఇటువంటి ప్రకటనల వల్ల రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించినవారవుతారు. ఇందుకు సంబంధించిన అభిప్రాయాలూ, సందేహాలు ఏమైనా ఉంటే నా రాజకీయ కార్యదర్శి పి.హరిప్రసాద్ దృష్టికి తీసుకురావచ్చు. తద్వారా మీ ఆలోచనలు, భావోద్వేగాలు పార్టీకి చేరుతాయి. పొత్తులపై పార్టీ విధానాలకు భిన్నంగా ప్రకటనలు చేసే నాయకుల నుంచి వివరణ తీసుకోవలసిందిగా ఇప్పటికే కేంద్ర కార్యాలయానికి స్పష్టత ఇచ్చాను. పొత్తుకు విఘాతం కలిగించాలని ఎవరు ప్రయత్నించినా వారిని ప్రజలు గమనించకమానరు. ప్రజలు స్థిరత్వాన్ని కాంక్షిస్తున్నారు. ఈ సమయంలో పార్టీ శ్రేణులంతా అప్రమత్తంగా ఉండడం అవశ్యం అని జన సేన అధినేత పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు

# బూత్ కమిటీ సభ్యులతో స్వామి దాసు




**తిరువూరు,కలంకౌంటర్ :** తిరువూరు నగర పంచాయతీ లో బూత్ కమిటీ సభ్యులతో తిరువూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నల్లగట్ల స్వామి దాస్ శనివారం సమావేశం నిర్వహించారు., రానున్న ఎన్నికలలో బూత్ స్థాయిలో పోలింగ్ సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించారు. మాజీ జడ్పీ చైర్మన్ సుధారాణి , ఈ సమావేశంలో కౌన్సిలర్ పరసా శ్రీనివాసరావు (బీరువాల బాబు),తిరువూరు టౌన్ అధ్యక్షులు చలమాల సత్యనారాయణ, లీగల్ అడ్వైజర్ రేగళ్ల మోహన్ రెడ్డి, గత్తం నాగేశ్వరరావు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గూడూరి ఉమా బాల ను సన్మానించిన అత్తిలి రోశయ్య



**అత్తిలి (ప. గో. జిల్లా),కలంకౌంటర్ :** వై సి పి సీనియర్ మహిళా నాయకురాలు, ద్వారకాతిరుమల దేవస్థానం మాజీ సభ్యురాలు,నరసాపురం పార్లమెంట్ సమన్వయకర్త గూడూరి ఉమాబాల ను సన్మానించిన ద్వారకా తిరుమల దేవస్థానం మాజీ ధర్మకర్త అత్తిలి రోశయ్య.

# అభివృద్ధి పనులు పరిశీలించిన చైర్మన్ కర్నాటి రాంబాబు





**ఇంద్రకీలాద్రి,కలంకౌంటర్ :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం న పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ వైదిక సిబ్బంది, దాత సంగా నరసింగా రావు , ఇంజినీరింగ్ సిబ్బందితో కలిసి అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఇందులో భాగముగా మల్లేశ్వర స్వామివారి ఆలయ పనులు, యాగశాల పనులు పరిశీలించి ఆలయ అధికారులకు త్వరితగతిన పనులు పూర్తి చేయవలసినదిగా చైర్మన్ ఆదేశించారు.

# పీవీ కి భారతరత్న పట్ల తాడేపల్లి, మామిడి హర్షం

**విజయవాడ, కలంకౌంటర్ :** ప్రపంచంలోనే ఆర్థికంగా బలమైన దేశంగా భారత్ ను రూపొందించడంలో మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు తన చివరి శ్వాస వరకు శ్రమించారని ప్రముఖ పారిశ్రామిక వేత్తలు తాడేపల్లి మెహెర్ బాబా, మామిడి ప్రసాద్ అన్నారు. పి.వి నరసింహరావుకు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పీవీ వేసిన ఆర్థిక సంస్కరణల పునాదుల ఫలంగానే నేడు భారతదేశం ప్రపంచంలోనే ఆర్థికంగా నాలుగవ బలవంతమైన దేశంగా రూపుదిద్దుకుందన్నారు. గొప్ప రాజనీతిజ్ఞుడు, బహుభాషా కోవిదుడు స్వర్గీయ పీవీ నరసింహారావు కి భారతరత్న దక్కడం తెలుగు ప్రజలందరికి గర్వకారణంగా భావిస్తున్నామన్నారు.

# దర్శనం.. సేవ లో చక్కా కుటుంబం



**జగ్గయ్యపేట,కలంకౌంటర్ :** పట్టణంలోని రంగుల మండపంలో కొలువై ఉన్న పెనుగంచిప్రోలు గోపయ్య సహిత తిరుపతమ్మ తల్లి వారిని గురువారం విజయ వాడ-ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థాన మాజీ ధర్మకర్తల మండలి సభ్యురాలు చక్కా వెంకట నాగ వరలక్ష్మీ - వెంకట కృష్ణ ప్రసాద్ దంపతులు, సేవకులు చక్కా సూర్యప్రకాష్ గుప్త(నాని) - సాయి శ్రీహిత దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం చక్కా వెంకట నాగ వరలక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రసాదాలు పంపిణీ చేశారు.

# పీవీ కి భారత రత్న పట్ల బూరగడ్డ వేద వ్యాస్ హర్షం



**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** తెలుగు ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించడం పట్ల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ డిప్యూటీ స్పీకర్, బూరగడ్డ వేదవ్యాస్ హర్షం వ్యక్తం చేసి స్వర్గీయ పీవీ నరసింహారావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి శనివారం బూరగడ్డ వేదవ్యాస్ మీడియాతో మాట్లాడుతూ స్వర్గీయ పీవీ నరసింహారావు తో మా కుటుంబానికి మంచి స్నేహబాంధవ్యాలు ఉన్నాయని, స్వర్గీయ పీవీ నరసింహారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, ప్రధాన మంత్రిగా పనిచేసినప్పుడు పలుమార్లు ఆయన ను కలిసి ఎంతో రాజకీయం స్వర్గీయ పీవీ తో నేర్చుకున్నాను అన్నారు.స్వర్గీయ పీవీ నరసింహారావు భారతరత్న ఇవ్వడం పట్ల తెలుగు ప్రజలందరి తరపున బూరగడ్డ వేదవ్యాస్ కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వర్గీయ పీవీ నరసింహారావు విగ్రహ కమిటీ ప్రధాన కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్, చిలంకుర్తిపృథ్వి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# వాసవి అమ్మవారి అనుగ్రహం పొందండి

**● మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ**



**విజయవాడ,కలంకౌంటర్ :** వాసవి మాత ఆత్మర్పణ ఆత్మర్పణ దినోత్సవం లి సందర్భంగా ప్రపంచ శాంతి కోసం,అందరూ ఆయురారోగ్యలతో, సుఖ సంతోషాలతో లి ఉండాలని.ప్రతిఒక్క ఆర్యవైశ్యులు అమ్మవారి దర్శనం చేసుకుని కుంకుమ పూజలు, గ్రా మోత్సవం, వాసవి గాయత్రి మంత్ర జపం 1008 సార్లు ఆదివారం (నేడు )చేసి ఈ మహోన్నతమైన కార్యక్రమం లో పాల్గొని శ్రీ కన్యకా పరమేశ్వరి మాత అనుగ్రహం పొందాలని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

# భక్తి ని ఛాయాచిత్రం లో చూపిన విద్యార్థి




**అత్తిలి (ప. గో. జిల్లా),కలంకౌంటర్ :** ద్వారకా తిరుమల దేవస్థానం ట్రస్టు బోర్డు మాజీ సభ్యుడు కంకటాల సతీష్(అత్తిలి రోశయ్య) కుమారుడు మురళి మూడు రోజులలో వేంకటేశ్వర స్వామి వారి ఛాయాచిత్రం పెయింటింగ్ వేసి బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయ పూజారికి అందజేసిన దృశ్యం.

# ఛలో సీఎం కార్యాలయ ముట్టడికి అనుమతి లేదు..... ఎస్పీ



**గుంటూరు,కలంకౌంటర్ :** నేడు (ఆదివారం )ఏ ఐ వై ఎఫ్ సమస్యల పరిష్కారానికి తలపెట్టిన 'ఛలో ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం ముట్టడి' కార్యక్రమానికి, ఎటువంటి అనుమతులు లేవని గుంటూరు ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. మంగళగిరి సబ్ డివిజన్ పరిధిలో 30 పోలీస్ యాక్ట్ చట్టం అమలులో ఉందన్నారు. పోలీసుల ఆదేశాలను ధిక్కరించి, కార్యక్రమంలో పాల్గొంటే వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

# ట్రాఫిక్ ఎస్ఐ గా గంగారావు



**గుడివాడ,కలంకౌంటర్ :** గుడివాడ ట్రాఫిక్ ఎస్ఐగా నూతన బాధ్యతలు తీసుకున్న అడపా గంగారావు.

# మళ్లీ వచ్చేది జగనన్న ప్రభుత్వమే

**● విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు మళ్ళ విజయ్ ప్రసాద్**



**విశాఖపట్నం,కలంకౌంటర్ :** 2024 ఎన్నికల తర్వాత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే వస్తుందని విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు మళ్ళ విజయ్ ప్రసాద్ ఘంటాపదంగా చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా కార్యాలయంలో జరిగిన అనుబంధ విభాగాల జోనల్ ఇన్చార్జీలు మరియు అధ్యక్షులుతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.పార్టీ అనుబంధ విభాగలను బలోపేతం చేయాలని, అనుబంధం విభాగాలు బలోపేతంగా ఉన్నప్పుడే పార్టీ సునాయాసంగా విజయం సాధిస్తుందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో అనుబంధ విభాగాలు మరింత బాధ్యతగా వ్యవహరించాలని, ప్రతి వార్డు ప్రతి బూతులో కూడా అనుబంధ విభాగాల సభ్యులు ఉండేలా ప్రణాళికలు తయారు చేసుకుని ముందుకు వెళ్లాలని కోరారు. మీకు కావలసిన సహకారం పార్టీ నుండి ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు కోలా గురువులు మాట్లాడుతూ ఎన్నికలకు మనం సిద్ధంగా ఉండాలని, పార్టీ విజయం కోసం మనమంతా అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో , జిల్లా పార్టీ అధ్యక్షులు కోలా గురువులు, జిల్లా పార్టీ కార్యాలయం పర్యవేక్షకులు రవి రెడ్డి , జోనల్ ఇన్ చార్జులు ముత్తంశెట్టి వెంకట శివ సాయి నందీష్ , పీల నాగ వెంకట లక్ష్మి, అల్లంపల్లి రాజబాబు, బర్కత్ అలీ, కలిది%శీ%డి బంద్రీనాథ్, వంకాయల మారుతీ ప్రసాద్. జిల్లా అధ్యక్షులు ఆళ్ళ లక్ష్మణ జయ శివగణేష్, అడ్డాల కృపా జ్యోతి, మాన్యాల శ్రీనివాస్, బోని శివ రామ కృష్ణ, పెంద్ర అప్పన్న, కె వి బాబా, వానపల్లి ఈశ్వరరావు, బయవరపు రాధ, కోరడ అప్పల స్వామి నాయుడు, అద్దేపల్లి రవిబాబు, నాగిరెడ్డి కిరణ్ , పూర్ణ నంద శర్మ పాల్గొన్నారు.

# టీడీపీ పార్టీ కి అండగా ఉండాలి:దగ్గుమల్ల.ప్రసాదరావు



**పిట్టలవాని పాలెం(బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** టీడీపీ పార్టీ కి ప్రతి ఒక్కరు అండగా ఉండాలి అని బా పట్ల పార్లమెంటరీ నాయకు లు దగ్గుమల్లి ప్రసాదరావు అన్నారు. మండలం లోని అనేక గ్రామాలలో శనివారం ఆయన సుడి గాలిపర్యటన చేశారు. ఈ సందర్భంగా తన అభిమానులకు, ప్రజలకు ఆయన దిశా నిర్దేశం చేశారు. బాపట్ల లో టీడీపీ జండా ఎగురేవరకు నిరంతర శ్రమ చేసి ప్రజలకు ప్రజా పాలన అందించటానికి ప్రతి ఒక్కరు సహకారాన్ని అందించాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మీరా, నిజామ్ తదితరులు పాల్గొన్నారు

# నరసరావుపేట డీఎస్పీగా శర్మ బాధ్యతలు స్వీకరణ

**నరసరావుపేట,కలంకౌంటర్ :** నరసరావుపేట డీఎస్పీగా వివిఎస్ఎన్ శర్మ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా. నగరంపాలెం పోలీసు స్టేషన్ విధులు నిర్వహిస్తూ నరసరావుపేట డీఎస్పీగా బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. శాంతి భద్రతల విషయంలో రాజి లేకుండా పని చేస్తానన్నారు.అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పేకాట,మట్కా, ఇసుక అక్రమ రవాణాపై రాజీ పడే ప్రసక్తి లేదని అన్నారు.

# బాపట్ల అవినీతి రాక్షసుడు కోనా రఘుపతి: మాజీ ఎం ఎల్ సి అన్నం సతీష్ ప్రభాకర్



**పిట్టలవాని పాలెం(బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** దుర్మార్గంగా రాక్షసుడుగా ప్రవర్తించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి అవినీతి అక్రమాల దౌర్జన్యాలకు పాల్పడిన ఎమ్మెల్యే కోన రఘుపతిని ఓడించే వరకు నా జేబులో చివరకు అన్నం తినడానికి వంద రూపాయలు ఉన్న కోనా ఓటమికే ఖర్చు చేస్తా అని ఘాటైన వ్యాఖ్యలు చేశారు మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్.... బాపట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే తన బినామీలను అడ్డం పెట్టుకుని రైతుల దగ్గర నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి యాభై అడుగులకు పైగా అక్రమంగా ఇసుకను తవ్వి వందల కోట్లను సంపాదించుకున్నాడు అనిసతీష్ దుయబట్టారు భవిష్యత్తులో ఎమ్మెల్యే కోన చేసిన అక్రమాలు అన్యాయాలు ఏ ప్రభుత్వం వచ్చిన బయటకు తీస్తా...వదిలి పెట్టే ప్రసక్తే లేదు అని హెచ్చరించారు. నువ్వు చేసిన అభివృద్ధి నేను చేసిన అభివృద్ధి పై చర్చకు రాగలవా కోనాకు సవాలు విసిరారు... రోడ్లు విస్తరణ పేరుతో ఆస్తులను ధ్వంసం చేసి రెండు రోడ్లు వేసి అభివృద్ధి చేశా అనటం హాస్యాస్పదం.నష్టపోయిన వారికి ఇప్పటివరకు బాండ్లను ఇవ్వకపోగా నానా విధాలుగా ఇబ్బందులకు గురించేస్తున్నావ్ జాగ్రత్త ప్రజాప్రతినిధి అంటే భయపెట్టి బెదిరించి పాలన చేయటం కాదు. రెండో పంట కోసం సాగు నీరు ఇవ్వలేకపోతున్నావ్ ఇదేనా నీ పాలన రాజకీయాల్లో హత్యలు ఉండవు ఆత్మహత్యలే నువ్వు చేసిన అవినీతికి, క్రమాలకు నువ్వే బలికాబోతున్నావ్ ఎన్నికలు వస్తే చాలు దుప్పట్లు పంచి ప్రజలకు ముసుగు వేసి మభ్య పెట్టడం ఇదే చివరి సారి.... సౌమ్యుడు, మంచి వాడు అని ప్రజలు రెండు సార్లు గెలిపిస్తే నువ్వు చేసేది నీ నాయకుల చేత గంజాయి అమ్మించడం ముక్కు పచ్చలు ఆరని పిల్లలకు గంజాయి కి బానిసలుగా చేసి వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నావ్.... ప్రజలు ఆలోచించుకుని ఓటు వేయండి. మీ కళ్ళ ముందు జరిగిన బట్టే ఓటు వేయండి. వైసీపీ రాదు నువ్వు గెలవవవు గుర్తు పెట్టుకో.. బాపట్ల మున్సిపాల్టీలో చరిత్రలో ఫిబ్రవరి నెలలో రెండు రోజులకు ఒకసారి కుళాయిలు ద్వారా నీరు ఇచ్చిన పరిస్థితి ఎప్పుడు లేదు..ఇప్పుడే ఈ పరిస్థితి.. చెరువు మా నాన్న తెచ్చాడు, జిల్లా నేను తెచ్చా అని చెప్పుకోవడమే.. మిగిలిన నాయకులు ప్రజాప్రతినిధులు ఎవరు చేయలేదు బాపట్ల కు అన్నీ నువ్వు మీ నాన్ననేనా చేసింది అని ఏద్దేవా చేశారు అన్నీ పార్టీల నాయకులు రఘుపతిని ఓడించి పంపించండి అని అన్ని పార్టీలకు పిలుపునిచ్చారు టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్దిని గెలిపించి తీరుతాం అని అన్నారు




శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారు

విశ్వజననీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి
ఆత్మార్పణ దినోత్సవం
లోక కళ్యాణార్థం అహింస, త్యాగ నిరతిని
ప్రపంచానికి చాటి చెప్పిన జగజ్జనని లోక పావని
శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి
ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా
అమ్మవారిని స్మరించుకుంటూ...

కొత్తమాసు సుబ్రహ్మణ్యం
కొత్తమాసు శరణ్ కుమార్
చీరాల

వక్కలగడ్డ రామ్మోహన్ రావు
ప్రెసిడెంట్ : వాసవి క్లబ్ (జాండ్రపేట),
జాయింట్ సెక్రటరీ :
చీరాల మండల ఆర్యవైశ్య సంఘం

# ఆడుదాం ఆంధ్రాలో అన్ని అవకతవకలే

- క్రీడా సౌకర్యాలు సమకూర్చడంలో అధికారుల వైఫల్యం
- ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి పి.పద్మజ బాల



**స్పోర్ట్స్ ప్రతినిధి,కలంకౌంటర్ :** ఆడుదాం ఆంధ్రాలో అన్ని అవకతవకలేనని ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి పి.పద్మజ బాల అన్నారు. స్థానిక ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పోరేషన్ స్టేడియంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పద్మజ బాల మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని, క్రీడా సౌకర్యాలు సమకూర్చడంలో అధికారుల వైఫల్యం చెందారని పేర్కొన్నారు. కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీల నిర్వహణకు మ్యాట్లను ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావడంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ అధికారులు సక్సెస్ అయ్యారని ఆమె పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో జరిగిన అవకతవకలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. క్రీడాకారులకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేసిన న్యాయం జరగలేదని, క్రీడాశాఖ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. అప్పటికప్పుడే పేర్లు మార్చిన సచివాలయం అడ్మిన్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ప్రభుత్వం గ్రామీణస్థాయి నుండి క్రీడాకారులను ప్రోత్సహించడానికి కోట్ల రూపాయలు వెచ్చించి చేస్తున్న టోర్నీని అధికారులు తప్పుదోవ పట్టించారని ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ అధికారుల స్వలాభం కోసం శాప్ వైస్ చైర్మన్ను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏ ప్రభుత్వం ఉన్న శాప్ లో వాళ్ళిద్దరే అధికారం చేలా ఇస్తారని, వారిపై అవినీతి ఆరోపణలు ఉన్నప్పటికీ ఎటువంటి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

# దుప్పట్లు పంపిణీ చేసిన జనసేన నాయకులు



**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవి మండలం రావివారిపాలెం గ్రామానికి వెళ్లే రహదారి పక్కన నివసిస్తున్న ఎస్టీలకు జనసేన నాయకులు భోగి రెడ్డి సాంబయ్య ఆధ్వర్యంలో లలితా దేవి చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో ముమ్మారెడ్డి వెంకటకృష్ణ రావు 25 మంది ఎస్టీలకు దుప్పట్లు పంపిణీ చేశారు... ఈ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గ జనసేన నాయకులు గుడివాక శేషుబాబు, మండల పార్టీ అధ్యక్షులు పోషాడపు రత్నగోపాల్, కామిశెట్టి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కడవకొల్లు సీతారామాంజనేయులు, మోపిదేవి శ్రీనివాసరావు, నరేష్, మొదలగు జనసేన నాయకులు పాల్గొన్నారు.



## మోపిదేవి పోలీస్ అవుట్ పోస్ట్ తనిఖీ చేసిన కృష్ణాజిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ హస్మి.

–మోపిదేవి,కలంకౌంటర్ :



# మోపిదేవి స్వామివారిని దర్శించుకున్న కృష్ణా జిల్లా ఎస్పీ...



**మోపిదేవి,కలంకౌంటర్ :** కృష్ణాజిల్లా,మోపిదేవి మండలం, మోపిదేవిలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ హస్మి . ఆలయ అధికారులు, ఆలయ పండితులు, అర్చక స్వాములు ఘన స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ స్వామి వారిని దర్శించుకునగా, ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ హస్మి కి ఆలయ సహాయ కమీషనర్ నల్లం సూర్యచక్రధరరావు ఆలయ మర్యాదలతో సత్కరించి, ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ డిఎస్పి మురళీధర్ రావు చల్లపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ నాగప్రసాద్, మోపిదేవి ఎస్ఐ సత్యనారాయణ. మరియు పోలీస్ సిబ్బంది ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ చీఫ్ పవన్ కళ్యాణ్ తో - గుడివాడ టిడిపి ఇన్చార్జ్ వెనిగండ్ల రాము ఆత్మీయ సమావేశం

- హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో పవన్ కళ్యాణ్ తో గంటకు పైగా భేటీ అయిన వెనిగండ్ల రాము



**గుడివాడ,కలంకౌంటర్ :** పవన్ కళ్యాణ్ కు మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో గౌరవ సత్కారం చేసిన రాము,సరస్వతి అమ్మవారి విగ్రహాన్ని జ్ఞాపికగా అందచేశారు. గుడివాడ రాజకీయాలపై ముచ్చటించుకున్న పవన్ కళ్యాణ్ - వెనిగండ్ల రాము గుడివాడ నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై పవన్ కళ్యాణ్ కు సవివరంగా తెలియజేసిన రాము. గుడివాడలో జనసేన నాయకులు, కార్యకర్తలు ఎనలేని సహకారం అందిస్తున్నారని పవన్ కళ్యాణ్ కు తెలిపిన రాము. గుడివాడ రాజకీయాల్లో టిడిపి తిరిగులేని స్థాయిలో నిలిచేలా మద్దతు తెలిపిన పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేసిన వెనిగండ్ల రాము. టిడిపి - జనసేన కూటమి అభ్యర్థిగా ఈసారి ఎన్నికల్లో గుడివాడలో తన విజయం తద్యమని పవన్ కళ్యాణ్ కు తెలిపిన రాము. రాష్ట్రవ్యాప్తంగా కూడా టిడిపి - జనసేన కూటమి అభ్యర్థుల విజయం నల్లేరుపై నడక లాంటిదని ఈ సందర్భంగా రాముతో అన్న పవన్ కళ్యాణ్. విజయం ఏకపక్షమైన, ఎన్నికలు సమీపిస్తున్న వేళ నిర్లక్ష్యానికి తావు లేకుండా పార్టీ నేతలందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలంటూ రామును ప్రోత్సహించిన పవన్ కళ్యాణ్.


విశ్వజననీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి
ఆత్మార్పణ దినోత్సవం
లోక కళ్యాణార్థం అహింస, త్యాగ నిరతిని ప్రపంచానికి చాటి చెప్పిన జగజ్జనని లోక పావని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారిని స్మరించుకుంటూ...
ఎం.ఎస్.వి సత్యనారాయణ మూర్తి (సత్యం)
వైస్ ప్రెసిడెంట్ : శ్రీ లక్ష్మీ నృసింహ సోమయాజి వైశ్య సమాజం
మచిలీపట్నం

సర్వే జనా సుఖినో భవంతు
విశ్వజననీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి
ఆత్మార్పణ దినోత్సవం
లోక కళ్యాణార్థం అహింస, త్యాగ నిరతిని ప్రపంచానికి చాటి చెప్పిన జగజ్జనని లోక పావని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారిని స్మరించుకుంటూ...
శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారు
తటవర్తి వాసు
కార్యవర్గ సభ్యులు : ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
రాష్ట్ర ఉపాధ్యక్షులు : ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ
కావలి, నెల్లూరు జిల్లా

విశ్వజననీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి
ఆత్మార్పణ దినోత్సవం
లోక కళ్యాణార్థం అహింస, త్యాగ నిరతిని ప్రపంచానికి చాటి చెప్పిన జగజ్జనని లోక పావని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారిని స్మరించుకుంటూ...
ఉడత్తు సురేష్ జ్యూయలర్స్
మచిలీపట్నం

విశ్వజననీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి
ఆత్మార్పణ దినోత్సవం
సందర్భంగా అమ్మవారిని స్మరించుకుంటూ...
వంశీ జ్యూయలర్స్
ప్రొ॥ అన్నం రామకృష్ణ బాబూరావు
గోల్డ్, సిల్వర్ మర్చంట్స్ & బ్యాంకర్స్
డైమండ్ బజార్, మచిలీపట్నం

శ్రీ వెంకటేశ్వర జనరల్ స్టోర్స్
శెట్టి గారి షాపు
గొడుగుపేట, మచిలీపట్నం
మా వద్ద నాణ్యమైన పచారి సరుకులు లభించును

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి
ఆత్మార్పణ దినోత్సవం
లోక కళ్యాణార్థం అహింస, త్యాగ నిరతిని ప్రపంచానికి చాటి చెప్పిన జగజ్జనని లోక పావని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారిని స్మరించుకుంటూ...
శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవి
గణ్యసాయి జ్యూయలరీ మార్ట్
గోల్డ్ & సిల్వర్ మర్చంట్స్
మా వద్ద B.I.S. మార్క్ ఆభరణములు లభించును
ప్రొ॥ జిల్లు మురళీ నాథ్
6/296, డైమండ్ బజార్, మచిలీపట్నం

విశ్వజననీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి
ఆత్మార్పణ దినోత్సవం
లోక కళ్యాణార్థం అహింస, త్యాగ నిరతిని ప్రపంచానికి చాటి చెప్పిన జగజ్జనని లోక పావని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారిని స్మరించుకుంటూ...
జయవరపు ప్రసాద్
సభ్యులు :శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం,
మచిలీపట్నం.

విశ్వజననీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి
ఆత్మార్పణ దినోత్సవం
లోక కళ్యాణార్థం అహింస, త్యాగ నిరతిని ప్రపంచానికి చాటి చెప్పిన జగజ్జనని లోక పావని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారిని స్మరించుకుంటూ...
కొప్పురావూరి రజని
రాష్ట్ర అధ్యక్షురాలు : ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
విజయవాడ

# ప్రజలకు భరోసా కల్పించేందుకు లోకేష్ శంఖారావం :యార్లగడ్డ



**గన్నవరం,కలంకౌంటర్ :** ప్రభుత్వ అస్తవ్యస్త విధానాల వల్ల నిరాశ,ని స్పృహల్లో కూరుకుపోయిన రాష్ట్ర ప్రజలలో భరోసా కల్పించేందుకు టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం పూరిస్తున్నారని గన్నవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గత ఐదు సంవత్సరాలు కాలంగా రాష్ట్ర ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయాల వల్ల రాష్ట్రంలోని నిరుద్యోగులు,అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారిలో మనోధైర్యాన్ని నింపేందుకు నారా లోకేష్ శంఖారావం యాత్ర చేపట్టారని శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో మిగిలిపోయిన ప్రాంతాలను కవర్ చేస్తూ నారా లోకేష్ శంఖారావ యాత్ర చేపడుతున్నారని ఆయన చెప్పారు. ఇందులో భాగంగా 50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో లోకేష్ పర్యటించనున్నట్లు ఆయన వివరించారు. యాత్రల ద్వారా రాష్ట్రంలో ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న అన్యాయం వివరించడంతోపాటు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు చేయబోయే సంక్షేమ పథకాలను ఆయన వివరిస్తారని చెప్పారు. యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల్లోకి చొచ్చుకుపోయిన నారా లోకేష్ ఈ యాత్ర ద్వారా ప్రజల సమస్యలను మరింత లోతుగా అధ్యయనం చేయడానికి వీలు కలుగుతుందన్నారు. మరో 80 రోజుల్లో రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం ఏర్పడుతుందని ప్రజల కష్టాలు పూర్తిగా తొలగిపోతాయని యార్లగడ్డ పేర్కొన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టిడిపికి పట్టం కట్టేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని వెంకట్రావ్ ధీమా వ్యక్తం చేశారు.

# నేడే శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం

**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** అజాద్ రోడ్ లోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ పాలకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మామిడి మురళీకృష్ణ, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ తెలిపారు. శనివారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉదయం 5 గంటలకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి తైలాభ్యంగన స్నానం, క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం, నిర్వహిస్తామన్నారు. అనంతరం అమ్మవారికి కుంకుమార్చన, సామూహిక కుంకుమార్చన, మంగళహారతి, మంత్రపుష్పం,తీర్థప్రసాద వినియోగం జరుగుతా యన్నారు. సాయంత్రం అమ్మవారికి దివ్యాలంకరణ, సహస్రనామ పుష్పార్చన, జరుగుతాయన్నారు సాయంత్రం 6 గంటల నుండి మహిళా మాతల జ్యోతుల మధ్య అమ్మవారి ఊరేగింపు నిర్వహిస్తామన్నారు. రాత్రి 8 గంటలకు నక్షత్ర హారతి తీర్థ ప్రసాద వినియోగం జరుగుతాయన్నారు. ఈ సమావేశంల బైసాని హయగ్రీవ రావు, కారుమూరి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.












విశ్వజననీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి

ఆత్మార్పణ దినోత్సవం



లోక కళ్యాణార్థం అహింస,
త్యాగ నిరతిని ప్రపంచానికి చాటి చెప్పిన
జగజ్జనని, లోక పావని
శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి
ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా
అమ్మవారిని స్మరించుకుంటూ...





పబ్బతి వెంకట రవికుమార్
చైర్మన్ : పసురా గ్రూప్
గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ : ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ
జాయింట్ సెక్రటరీ : తెలంగాణ ఆర్యవైశ్య ఇండస్ట్రియల్ ఫోరమ్
హైదరాబాద్

విశ్వజననీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి

ఆత్మార్పణ దినోత్సవం



లోక కళ్యాణార్థం అహింస, త్యాగ నిరతిని
ప్రపంచానికి చాటి చెప్పిన జగజ్జనని లోక పావని
శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి
అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం
సందర్భంగా
అమ్మవారిని స్మరించుకుంటూ...





పామిడి సత్యనారాయణ శెట్టి
వైశ్య రత్న
చైర్మన్ : శ్రీ కన్యక పరమేశ్వరి దేవస్థానం,
అధ్యక్షులు : పంగులూరి సీతమ్మగారి ఆర్యవైశ్య ధర్మసత్రం
తిరుపతి

స్వాగతం...సుస్వాగతం !







శ్రీ చిన్ని రామ సత్యనారాయణ గారు
అధ్యక్షులు,
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ



శ్రీ టి.జి. వెంకటేష్ గారు
మాజీ మంత్రివర్యులు...
గౌరవాధ్యక్షులు : ఆం.ప్ర. ఆర్యవైశ్య మహాసభ

పల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ
ప్రమాణ స్వీకార మహోత్సవానికి
విచ్చేస్తున్న మాజీ మంత్రివర్యులు...
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ గౌరవధ్యక్షులు...
మాన్య శ్రీ టి.జి వెంకటేష్ గారికి
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు
శ్రీ చిన్ని రామ సత్యనారాయణ గారికి
స్వాగతం... సుస్వాగతం!

రవి కుమార్ (కలం కౌంటర్ దినపత్రిక)
చైర్మన్ :
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ పబ్లిక్ రిలేషన్స్ కమిటీ


Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com